


**ఉమర్‌ఖయ్యాం** బార్‌లో ఘన్తుగా మందు బిగించి బయటి కొచ్చాడు బాబూరావు.

అప్పుడు రాత్రి పన్నెండవుతూంది.

బయట లోకమంతా కళ్ళ ముందు తిరుగుతున్నట్లనిపించింది బాబూరావుకు. తాగిన మధువు నరాలమీద పని చెయ్యసాగింది. ఇలాంటప్పుడు పక్కన ఆడది ఉంటే...ఓహ్...భలే రంజుగా ఉంటుంది. నరాలు జివ్వున లాగాయి.

ఒకసారి భార్య గుర్తు కొచ్చింది. ఛత్...దాని మొహం మండ.

ఎప్పుడు పక్కలో చేరినా చంటాడికి జ్వరం, పెద్దదానికి పాలు లేవు, ఇంట్లో బియ్యం లేవు, కిరాణాకొట్టువాడు అరు విచ్వలేదు లాంటి సోది కబుర్లే గాని సరదాగా సరసమాడిన రోజుల్లేవు.

నాలుగైదు ఖాతాలు గుర్తొచ్చాయి.ప్చ్...లాభంలేదు. ఇవాళెలాగైనా కొత్త సరుకును చూడాలి.

ఎదురుగుండా రిక్షా ఒకటి వస్తూ కనపడింది. దాన్ని పిలిచి అందులో కెక్కి కూర్చున్నాడు.

ఎవ రెలాంటి వాళ్ళో రిక్షావాళ్ళు ఇట్టే వ ాసి కట్టగలరు.

"బాబూ!మంచి సరుకున్నాది-సూస్తారేటి?"

"సానా!సంసారా!"

"సంసారే."

"అయితే పద."

రిక్షావాడు చూపించిన ఇంట్లోకి దూరాడు బాబూరావు.

ముందుగది కొంచెం విశాలంగా ఉంది. లోపల కిరసనాయిలు దీవం వెలుగుతూంది. కరెంటు ఉన్నాగానీ అర్ధరాత్రి పూట లైటేసే చుట్టూఉన్న ఇళ్ళలో ఉన్న వాళ్ళకి అనుమానం వస్తుందని అలాంటి వాళ్ళు లైట్లు వెయ్యరని బాబూరావు అనుకుంటూ ఉంటాడు. ఎదురుగా మంచం మీద పడుకుంది ఒక ఆడది. ముప్ఫయి ఏళ్ళ వయసు ఉంటుంది. ఆ మసక వెలుతురులో బాబూరావు కళ్ళకి ఆ ఆడది చాలా అందంగా కనిపించింది. ఆమె పక్కలో ఒక చంటిబిడ్డ ఉంది.

బాబూరావును చూడగానే లేచి కూర్చుంది. ఎందుకో ఆమె మొహం చాలా విచారంగా ఉన్నట్లనిపించింది బాబూరావుకు. అనలిలాంటి కేసులు సాదరంగా ఆహ్వానించి,బోలెడంత మర్యాద చేసి,కావలసినంత సుఖపెడతారు డబ్బు కోసం. మరి ఈ ఆడదీ లేవదేం!

"ఏం అలా ఉన్నావు?డబ్బు అక్కర లేదా!" అడిగాడు బాబూరావు.

దాని కామె వెక్కి వెక్కి ఏడవసాగింది.

"ఏం?ఎందు కేడుస్తున్నావు?" గాభరాగా అడిగాడు బాబూరావు.

"బాబూ!నా భర్త నన్నొదిలేసి మరొకర్తి ని మరిగాడు. డబ్బు దన్కం దానికే ఇస్తాడు. నా వంక చూడడం మానేశాడు. నాకు మరో ఆదాయం లేదు. నా బాబుకు నాల్రోజులబట్టి జ్వరం. డాక్టరు దగ్గిరికి తీసుకెళదామంటే నా దగ్గర పైసా లేదు. మీరు పాతికో,ముప్ఫయ్యో నా మొహాన పారేస్తే బిడ్డని డాక్టరుకి చూపించుకుంటాను."

ఏడుస్తూనే చెప్పసాగింది.

బాబూరావుకు ఆవిడ జాలికథ వినాలని లేదు. లోపల నరాలు తొందర పెడుతున్నాయి.

"నీ పేరు?" అడిగాడు.

"సావిత్రి." చెప్పిం దామె.

"సావిత్రీ!ఈఏభై ఉంచు."

ఏభై రూపాయలనోటు సావిత్రి చేతిలో పెట్టాడు. పాతి కివ్వాల్సిన చోట ఏభై ఇచ్చాడు. లోపల మందు అంతలాగ పని చేస్తూంది మరి. ఇప్పుడా ఆడది కాస్త బిగిస్తే వంద కూడా ఇచ్చేస్తాడు.

"రిక్షావాడికి నువ్వివ్వొద్దు. నేనే ఇస్తాను"అని చెప్పి బయటి కెళ్ళి రిక్షావాడికి డబ్బు లిచ్చి పంపేశాడు.

లోపలి కొచ్చి సావిత్రిని మంచం మీదికి లాక్కెళ్ళాడు. తనే ఆ చంటిబిడ్డని తీసుకెళ్ళి ఉయ్యాల్లో వడేశాడు.

ఆ తరవాత...

తెలతెలవారుతూ ఉండగా మంచంమీంచి లేచాడు బాబూరావు.

బట్ట లేసుకుని బయట కెళ్ళబోతూ మరో ఇరవై రూపాయలు సావిత్రి చేతిలో పెట్టాడు.

"ఇంద.ఈ ఇరవైకూడా ఉంచు. నీ బిడ్డకు జ్వరం చాలా ఎక్కువగా ఉంది. మంచి డాక్టరుకు చూపించు."

'ఓ యబ్బ ఎంత జాలి!పిచ్చి ముండాకొడుకు! ఈ బిడ్డ నా బిడ్డే అనుకున్నాడు. ఇలాంటి వాళ్ళు ఇంట్లో పెళ్ళాం,పిల్లల్ని సరిగ్గా చూడరు గానీ ఉంచుకున్న దానికి అడిగినంత ఇస్తారు. మాయదారి వెధవ, వీడికి బిడ్డమీద జాలేమిటి,నా మీద మోజు గాకపోతే! అందుకే ఇలాంటి వాళ్ళకు ఇలాంటి కథలు చెప్పి రెట్టింపు లాగాలి. లేకపోతే పాతిక రావాల్సిన రాత్రి డెబ్బయి వస్తాయా!'

బాబూరావు వెళ్ళిన వైపే చూస్తూ తనలో తానే గొణుక్కుంటున్న సావిత్రి బిడ్డ ఏడుపుతో ఈ లోకంలో కొచ్చింది.

గబగబా ఉయ్యాలలో ఉన్న బిడ్డని బయటికి తీసింది. బిడ్డకి జ్వరంతో ఒళ్ళు పేలిపోతూంది.

స్త్రీ సహజమైన కరుణ ఉప్పొంగింది సావిత్రిలో. గబగబా వంటింట్లోకి వెళ్ళి కాసిన్ని పాలు కలిపి బిడ్డకి పట్టింది.బిడ్డ పాలు తాగాక ఆ బిడ్డని భుజాన వేసుకుని ఎవరి దగ్గరైతే ఆ రాత్రికి ఆ బిడ్డని అద్దెకు తెచ్చిందో వారి కా బిడ్డని అప్పజెప్పడానికి బయలుదేరింది.

ఒక పెంకుటింటి పెరటి వైపుకి వెళ్ళి తలుపు తట్టింది సావిత్రి.

ఒకావిడ తలుపు తీసింది.

"ఇదుగోనమ్మా మీ బిడ్డ-ఇదిగో మీ కివ్వవలసిన అద్దె డబ్బు"అంటూ తను రాత్రి సంపాదించిన డబ్భై రూపాయలూ ఆవిడ చేతిలో పెట్టింది సావిత్రి.

"అదేమిటి,సావిత్రీ! మన ఒప్పందం ఇరవయ్యే కదా!"అంటూ ఏభై రూపాయలు తిరిగిచ్చెయ్య బోయిం దా ఇల్లాలు.

"నే నంత కసాయిదాన్ని కానమ్మా బిడ్డకి జ్వరంతో ఒళ్ళు పేలిపోతూంది. ఇటువంటి బిడ్డ నడ్డం పెట్టుకుని డబ్బు సంపాదించాలనుకున్న నీచురాల్ని. ఈ డబ్బుతో ఈ బిడ్డకి నయమైతే నా పాపానికి కొంతైనా నిష్కృతి లభిస్తుంది. దయచేసి ఈ డబ్బు తీసుకుని వెంటనే ఈ బిడ్డను ఎవరైనా డాక్టరుకు చూపించండి"అని చెప్పి గుమ్మం దిగి వెళ్ళిపోయింది సావిత్రి.

తన దుఃస్థితికి తానే కుమిలిపోతూ,గుడ్లనీరు కుక్కుకుంటూ బిడ్డను తీసుకుని తలుపు వేసుకుందా ఇల్లాలు।

ఆ ఇల్లాలే బాబూరావు భార్య అని సావిత్రికి తెలీదు, పాపం! ✱


అందమైన భార్య కావాలనుకుంటున్నారా?

ఈ రోజుల్లో అందమైన భార్య కావాలన్నా భర్త లభించాలన్నా కేవలం అదృష్టమే. అమ్మాయిలు, అబ్బాయిలు ముఖం మీద మొటిమలతో, జిడ్డుగా వున్న ముఖంతో నిరుత్సాహంగా, నల్లగా కనపడతారు. అలాంటి వారందరికి



వరం సురూప్‌లేప్

మొటిమలను పోగొట్టి మీ ముఖాన్ని శుభ్రంగా కనుపింపచేస్తుంది. రంగు మార్పుతో మీరు అందంగా కూడ కనపడతారు.



చలివలన కాలి మడమలు, పాదములు, పెదవులు, చర్మంపై వచ్చే పగుళ్ళు, చమ్మంతా ఆరిపోవడాన్ని, చర్మం పొరలుగా, పొట్టుగా రాలిపోవడం మున్నగు వాటిని నయం చేయడానికి అత్యంత ఉపయోగకారి

అమృతమలామ్

ఉత్పత్తిదార్లు:

అమృత్ ఫార్మస్యూటికల్స్

బెల్గాం-590002 (ఇండియా)

'హాయి'గా ఉండాలంటే, జయవర్మా జెట్టీలనే ధరించండి



JAYAVARMA KNITTEARS,

LAKSHMINAGAR 5th St., TIRUPUR-638 602.

PHONE: 22231-23221

JAYAVARMA Jatties